క్లుప్తంగా

వివరాలు యూడైస్‌లో నమోదు చేయాలి



మాట్లాడుతున్న డీఈఓ సత్యనారాయణ

భువనగిరి: జిల్లాలోని పాఠశాలలను పరిశీలించి కావాల్సిన మౌలిక వసతుల సమాచారాన్ని యూడైస్ ప్లస్ పోర్టల్‌లో నమోదు చేయాలని డీఈఓ సత్యనారాయణ అన్నారు. మంగళవారం డీఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండలాల ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, ఆపరేటర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడు రోజుల పాటు జరిగే నమోదు ప్రక్రియకు ఉపాధ్యాయులు సహకరించాలన్నారు. సమావేశంలో జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్, క్వాలిటీ కో ఆర్డినేటర్ శ్రీనివాసులు, కమ్యూనిటీ మొబిలైజేషన్ కో ఆర్డినేటర్ లింగారెడ్డి, ఏఎస్ఓ నరహరి, ఏపీఓ మహేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

108కిలోల నెయ్యి అందజేత

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం నుంచి 23వ తేదీ వరకు ఉత్తర మాఢ వీధిలో నిర్వహించే పంచకుండాత్మక యాగంలో వినియోగించేందుకు 108 కిలోల ఆవు నెయ్యిని హైదరాబాద్‌కు చెందిన భక్తుడు గడ్డమీది యాదగిరిగౌడ్, భారతీ, గడ్డమీది శ్రావణ్‌గౌడ్ శ్రావణిలు మంగళవారం ఈవో భాస్కర్‌రావుకు అందజేశారు. కార్యక్రమంలో టీటీడీ లోకల్ అడ్వైజరీ మాజీ సభ్యులు వడ్లోజు వెంకటేష్, ఆలయాధికారి గజివెల్లి రఘు ఉన్నారు.

సీజ్ చేసిన ఇసుక వేలం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సైదాపురం–మాసాయిపేట వాగు పరిధిలో అక్రమంగా నిల్వ చేసిన సీజ్ చేసిన 50 ఇసుక కుప్పలను ఈ నెల 13న ఎస్ఓటీ పోలీసులు సీజ్ చేసి కేసు నమోదు చేశారు. కాగా మంగళవారం సీజ్ చేసిన ఇసుక కుప్పలకు తహసీల్దార్ దేశ్యా నాయక్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. 50 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను రూ.52,000ల ఆదాయం వచ్చింది. కార్యక్రమంలో ఆర్ఐ విజయ సింహారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాము, తదితరులున్నారు.

టాలెంట్ టెస్టులతో ప్రతిభ మెరుగుదల

ఆలేరురూరల్ : టాలెంట్ టెస్టులతో విద్యార్థుల్లోని ప్రతిభ మెరుగవుతుందని జనని స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మైదం భాస్కర్, అధ్యక్షుడు పేరపు ఆనంద్, సంస్థ కన్వీనర్ కుంతావత్ కమలాకర్ అన్నారు. ఈ నెల 25న రామకృష్ణ విద్యాలయంలో నిర్వహించనున్న టాలెంట్ టెస్టు బ్రోచర్‌ను మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపధ్యాయు రాలు దాసరి మంజులతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు జూ కంటి సిద్దులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

భూదాన్‌పోచంపల్లి : రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సలహాదారు బీవీ కోటయ్య అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల మండల సమావేశం నిర్వహించారు. అనంతరం రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సార బాలయ్యగౌడ్, ఉపాధ్యక్షులుగా మేకల మోహన్‌రెడ్డి, మన్నె రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రామస్వామి బస్వారెడ్డి, కార్యదర్శిగా చెరుకు చిన్నస్వామి, కోశాధికారులుగా చెరుకు యాదయ్య, మునుకుంట్ల లక్ష్మీనారాయణ, సభ్యులుగా మైసగోని ఈశ్వరయ్య, కట్టె నర్సిరెడ్డి ఎన్నికయ్యారు. సమావేశంలో ఆ సంఘం రాష్ట్రకార్యదర్శి కె.సత్యం, రాష్ట్ర కోశాధికారి షేక్ యూసుఫ్, రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ జెఎంరెడ్డి, భగవత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు స్వాగతం



అభివాదం చేస్తున్న ఎమ్మెల్సీ కవిత

చౌటుప్పల్ : సూర్యాపేట జిల్లాలో జరుగుతున్న లింగమంతుల జాతరకు వెళ్తున్న ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు మంగళవారం బీఆర్‌ఎస్‌వీ నాయకులు పట్టణ కేంద్రంలో ఘనంగా స్వాగతం పలికారు. బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై బీఆర్‌ఎస్‌వీ మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముటుకుల్లోజు రాఘవ ఆధ్వర్యంలో సన్మానించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు యాదవ సంఘం ఆధ్వర్యంలో స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువజన విభాగం మున్సిపాలిటీ అధ్యక్షుడు తొర్పునూరి నర్సింహ్మా, ఫరాన్, ఇమ్మడి ఈశ్వర్, విజయ్‌కుమార్, పన్నాల శశిధర్‌రెడ్డి, శివ పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతి

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని ముదిరాజ్ భవనంలో మంగళవారం లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు భూ క్యా సంతోష్ నాయక్, శ్రీహరి నాయక్, వినోద్ నాయక్,అరుణ్ నాయక్, నరేష్ నాయక్, అశోక్, కుమార్ నాయక్, తేజ, నరేష్, సాగర్, సాయి, రాజశేఖర్, నితిన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కంకర పరిచారు.. బీటీ మరిచారు

- అసంపూర్తిగా తుక్కాపురం – కప్రాయపల్లి రోడ్డు
- రెండేళ్ల క్రితం పనులు ప్రారంభించినా నేటికీ పూర్తికాని పనులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



ఓ వైపు కంకరపరిచి వదిలేసిన తుక్కాపురం - రహీంఖాన్‌పేట రోడ్డు



రహీంఖాన్‌పేట కల్వర్టు వద్ద..

ఆత్మకూరు(ఎం): మండలంలోని తుక్కాపురం స్టేజీ నుంచి కప్రాయపల్లి వరకు చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. భువనగిరి–మోత్కూరు రోడ్డులో ఆత్మకూరు(ఎం) మండలం తుక్కాపురం స్టేజీ నుంచి కప్రాయపల్లి వరకు రోడ్డంతా గుంతలమయంగా మారి అధ్వానంగా తయారైంది. దీంతో గత ప్రభుత్వం ఈ మార్గంలో బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2 30కోట్లు మంజూరు చేసింది. నిధులు మంజూరు కావడంతో రోడ్డు పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ రెండేళ్ల క్రితం రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. కప్రాయపల్లి నుంచి మర్రిచెట్టు వరకు, రాయిగిరి–మోత్కూరు మెయిన్ రోడ్డుకు ఒక వైపు మాత్రమే బీటీ వేశారు. తుక్కాపురం నుంచి రహీంఖాన్‌పేట కల్వర్టు వరకు ఇరువైపులా కంకర పరిచి వదిలేశారు. అయితే బీటీ రోడ్డు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పలు కారణాలతో రోడ్డు పనులను మధ్యలోనే వదిలేశారు. దాదాపు రెండేళ్లుగా రోడ్డు పనులు నిలిచియాయి. కంకర పోసి వదిలేసిన రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు పూర్తిచేసే విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరూ చొరవ చూపడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులు పూర్తిచేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం

తుక్కాపురం నుంచి రహీంఖాన్‌పేట వరకు కంకర పరిచి రెండేళ్లవుతుంది. కంకర రోడ్డుపై ప్రయాణించ లేక ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి కంకర పరిచిన వరకైనా బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి వేయాలని కోరుతున్నాం.



– గాడిపెల్లి ఉదయ్‌కుమార్, ఆత్మకూరు(ఎం)

పనులు పూర్తి చేయాలి

తుక్కాపురం నుంచి కప్రాయపల్లికి బీటీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరై రెండేళ్లు గడుస్తున్న పనులు పూర్తి చేయడం లేదు. అధికారులు పట్టించుకోకపోవడంతో నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతోంది ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి బీటీరోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుతున్నాం.



– మల్లెల పర్వతాలు, రహీంఖాన్‌పేట

ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



పల్లెపహాడ్ వద్ద కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి : ప్రతి ఎకరాకు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. భువనగిరి మండలం వడపర్తి, హన్మాపురం గ్రామాల చెరువులకు నీరొచ్చే తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ వద్ద గల కాలువలను ఆయన పరిశీలించారు. కాల్వల మరమ్మతులు చేసి చెరువులను నింపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో జరిగిన మల్లన్న జాతరకు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఎలిమినేటి కృష్ణారెడ్డి, పాశం శివానంద్, నానం కృష్ణ తదతరులు ఉన్నారు.

నల్గొండ చౌరస్తాను సుందరీకరిస్తాం

భువనగిరిటౌన్ : పట్టణంలోని నల్గొండ చౌరస్తాను సుందరీకరిస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ చౌరస్తాను ఆయన పరిశీలించారు. నల్లగొండ చౌరస్తా నుండి బ్రహ్మంగారి గుడి పక్కన నుంచి తీర్థం కాల్వ వరకు మురికి కాలువను నిర్మిస్తామన్నారు. ఆయన వెంట గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ, మున్సిపల్ మాజీ చైర్మన్లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, కొలుపుల రమేష్, సిరిపంగ నాగరాజు తదితరులు ఉన్నారు.

హామీల అమలులో విఫలం

భువనగిరిటౌన్ : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ అన్నారు. ఈ నెల 20న నిర్వహించనున్న చలో హైదరాబాద్‌కు సంబంధించిన పోస్టర్లను మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. ప్రజా సంపదను లూటీ చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడీ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, చిరబోయిన కొమురయ్య, సుంచు రాములు,రాజు , వెంకటేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో సత్ప్రవర్తనతో మెలగాలి

- రాచకొండ సీపీ సుధీర్‌బాబు



భువనగిరి టౌన్ : రిసెప్షన్ కౌంటర్‌ను పరిశీలిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

భువనగిరిటౌన్: భువనగిరి పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం రాచకొండ సీపీ సుధీర్‌బాబు సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలు, పనితీరును పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో సత్ప్రవర్తనతో ఉండాలని, కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. ఆయన వెంట డీసీపీ రాజేష్‌చంద్ర, ఏసీపీ రాహుల్‌రెడ్డి, సీఐ, ఎస్ఐలు ఉన్నారు.

పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరిశీలన

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామ పరిధిలో సర్వే నంబర్ 329లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌ను రాచకొండ సీపీ సుధీర్ బాబు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా త్వరలో ఏర్పాటు చేయనున్న ఆర్మ్‌డ్ రిజర్వ్ క్వార్టర్స్ పనులను, పోలీస్ శాఖ శిక్షణా కార్యక్రమానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

ఆలేరురూరల్: ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని రాచకొండ సీపీ సుధీర్‌బాబు అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణంలో పెద్దవాగును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఇసుక అక్రమ రవాణా జరగకుండా పోలీసులు, మైనింగ్, రెవెన్యూ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. వే బిల్లు లేకుండా ఇసుక రవాణా లారీలు, ట్రాక్టర్లు పట్టుపడితే సీజ్ చేయాలన్నారు. ఇప్పటివరకు కమిషనరేట్ పరిధిలో 59వేల టన్నుల ఇసుకను సీజ్ చేసినట్లు చెప్పారు. ఆయన వెంట డీసీపీ రాజేష్ చంద్ర, ఎస్ఓటీ డీసీపీ రమణారెడ్డి, భువనగిరి ఏఎస్పీ రాహుల్‌రెడ్డి, సీఐ కొండల్‌రావు, ఎస్ఐ రజనీకర్ ఉన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

మోటకొండూర్: ప్రజలకు అందుబాటులో ఉంటూ చట్టపరంగా సేవలు అందించాలని సీపీ సుధీర్ బాబు అన్నారు. మంగళవారం మోటకొండూర్ పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, తదితర రికార్డులను పరిశీలించారు. స్టేషన్ భవనం నిర్మించేందుకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట డీసీపీ రాజేష్‌చంద్ర, డీసీపీ ఎస్ఓటీ రమణారెడ్డి, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ రమేష్ కుమార్, సీఐ కొండల్‌రావు, ఎస్సై ఉన్నారు.

బందోబస్తుపై పోలీసులకు సూచనలు

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీలింగబస్వేశ్వర స్వామి ఆలయాన్ని రాచకొండ సీపీ సుధీర్‌బాబు మంగళవారం సందర్శించారు. ఈనెల 22, 23, 24వ తేదీల్లో ఆలయ బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో కొనసాగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం



నిరసన ప్రదర్శన చేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

భువనగిరిటౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ జహంగీర్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వామపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు బేజాడీ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, బూరుగు కృష్ణారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్, కొల్లూరి రాజయ్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సిరిపంగి స్వామి, మాయ కృష్ణ, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని లోతుకుంటలో గల కేజీబీవీ కళాశాలలో వంట మనిషిగా పనిచేస్తున్న ధ్యానబోయిన మల్లమ్మ ఇటీవల మృతి చెందింది. మండలంలోని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.50వేల ఆర్థికసాయాన్ని మంగళవారం మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుంకోజు భాస్కర్, కెబీవీబీ ప్రత్యేక అధికారి దుర్గ, అమృతం, ఆలకుంట్ల శ్రీనివాస్, సురకంటి అనిత పాల్గొన్నారు.

తంగళ్లపల్లి రవికుమార్‌కు సన్మానం

భువనగిరిటౌన్ : మంగళవారం విశ్వకర్మ వడ్రంగి సంఘం జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్‌ను కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఉప్పల జ్ఞానేశ్వర్, బాషపల్లి ఆంజనేయులు, పాములపర్తి లక్ష్మీనారాయణ, రాళ్ల బండి శ్రీధర్ చారి, భాష పల్లి లక్ష్మణచారి, కాసోజు పాండురంగచారి, మహంకాళి సురేష్ చారి, రాళ్ల బండి బాలచారి, గన్నెముక్కల భిక్షపతి పాల్గొన్నారు.

మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవాలని వినతి

యాదగిరిగుట్ట: అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం, ప్రెస్ ఆకాడమీ ఆదుకోవాలని కోరుతూ సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు సోమవారం ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశా రు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

చౌటుప్పల్ : విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు పట్టణ కేంద్రంలోని ట్రినిటీ స్కూల్‌లో మంగళవారం ప్రైమరీ విభాగం స్పోర్ట్స్‌మీట్–2025 నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, యానాల ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య పాల్గొన్నారు.


సంక్షేమ పథకాలు అమలు చేయాలి

భువనగిరిటౌన్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాలను అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్ లో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎండీ జహంగీర్, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మంగ నరసింహులు, బూరుగు కృష్ణారెడ్డి, కోట రామచంద్రారెడ్డి, పైళ్ల యాదిరెడ్డి, కందడి సత్తిరెడ్డి, చీరిక అలివేలు, నాయకులు చీరిక సంజీవరెడ్డి, పొట్ట శీను, భాస్కర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించాలి

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామ పంచాయతీలో రెండు ఎస్సీ వార్డులకు రిజర్వేషన్లు కేటాయించాలని, దళిత కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ గ్రామానికి చెందిన తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్, మాజీ ఎమ్మెల్సీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు కలిసి మంగళవారం హైదరాబాద్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఓఎస్‌డీ విద్యాసాగర్‌కు వినతి పత్రం అందజేశారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం



యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట పట్టణంలోని సాయి బాబ గుడి సమీపంలో గుర్తుతెలి యని మహిళ మృతదేహం లభ్యమైంది. మంగళవారం పోలీసులు తెలి పిన వివరాల ప్రకా రం.. యాదగిరిగుట్ట పట్టణంలోని పాత గుట్ట రోడ్డులో గల సాయిబాబ గుడి సమీపంలో సోమవారం సాయంత్రం గుర్తుతెలియని మహిళ అపస్మారకస్థితిలో పడి ఉండటం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పో లీసులు ఘటనా స్థలానికి వెళ్లి సదరు మహిళను 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు మంగళవారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమేష్ తెలియజేశారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా సరోత్తంరెడ్డిని గెలిపించాలి



మోత్కూరు : ఉపాధ్యాయులను ఓటు అభ్యర్థిస్తున్న బీజేపీ నాయకులు



బొమ్మలరామారంలో..

ఆలేరురూరల్ : ఉమ్మడి నల్లగొండ – వరంగల్ –ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, ప్రభారి సుకరి సృజాన్, మండల, పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి, నంద గంగేష్, భోగ శ్రీనివాస్, బైరి మహేందర్, వర్ధమాన్ నరేందర్, శ్రీనివాస్, తునికి దశరథ, బడుగు జాహంగీర్, తేరాల శంకర్, పేరపు ఆనంద్, రాజు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఉమ్మడి ఖమ్మం – నల్లగొండ – వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి దయ్యాల కుమార స్వామి, జిల్లా నాయకులు బండారు సత్యనారాయణ పాల్గొన్నారు.

మోత్కూరు : ఉమ్మడి నల్లగొండ – వరంగల్ – ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఎన్నిక ప్రచారంలో బీజేపీ మండల కోఆర్డినేటర్ గౌరు శ్రీనివాస్, జిల్లా నాయకులు కొణతం నాగార్జున్‌రెడ్డి, పోచం సోమయ్య, మోత్కూరు పట్టణ, మండల శాఖ అధ్యక్షులు చాడ మంజూల, గూదె మధుసూదన్, పట్టణ నాయకులు కందుకూరి ప్రకాష్, జినుకల దశరథ, మహేందర్ పాల్గొన్నారు.

మోటకొండూర్: ఉమ్మడి నల్లగొండ – వరంగల్ – ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తంరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల నియోజకవర్గ ప్రముఖ్ బొట్టు కృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బీజేపీ మండల అధ్యక్షుడు ఝెల్లంల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు అనంతుల పాండు రంగారెడ్డి, భూమండ్ల సతీష్, భైరపాక స్వామి తదితరులు ఉన్నారు.

బొమ్మలరామారం : ఉమ్మడి నల్లగొండ– ఖమ్మం – వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తంరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మంగళవారం మండలంలోని చీకటిమామిడి గ్రామంలో జెడ్పీ హై స్కూల్ ఉపాధ్యాయులను బీజేపీ నాయకులు కలిసి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాలోత్ వినోద్ కుమార్ జాదవ్, ప్రభారి భాల్‌రాజ్, సీనియర్ నాయకులు రంగారామాగౌడ్, రవీందర్ రెడ్డి, రవి శంకర్, మహేష్ గౌడ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : ఉమ్మడి నల్లగొండ – ఖమ్మం– వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులంతా పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బొళ్ల సుదర్శన్, ఎన్నికల జిల్లా ఇన్‌చార్జ్ వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, సహా ఇన్‌చార్జ్ చందా మహేందర్ గుప్తా, ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇన్చార్జి దంతూరి సత్తయ్య, నాయకులు కొప్పుల యాదిరెడ్డి, రాచకొండ కృష్ణ, కసతాల అశోక్ రెడ్డి, మంద నరసింహ, తానేష్, బచ్చు శ్రీనివాస్, సుధాకర్, లింగస్వామి, వెంకటేశం, కొత్త రామచందర్, పోల్ నాగయ్య, రేగూరి అమరేందర్ పాల్గొన్నారు.

గుండాల : ఉమ్మడి నల్లగొండ – ఖమ్మం – వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తంరెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం మండలంలోని అనంతారం, వెల్మజాల, సుద్దాల, గుండాల ఉన్నత పాఠశాలలో బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, గుజ్జుల సోమనర్సయ్య, బుక్కా చంద్రశేఖర్, పింగళి విజయ్‌భాస్కర్‌రెడ్డి, నిమ్మల అవినాష్‌రెడ్డి, రేణుక, కాలి శ్రీను, మచ్చ వివాకర్‌రెడ్డి, రమేష్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనత కేసీఆర్‌దే



గొంగిడి మహేందర్‌రెడ్డి, ఇమ్మడి రాంరెడ్డిలను సన్మానిస్తున్న పీఏసీఎస్ డైరెక్టర్లు

యాదగిరిగుట్ట: వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనత కేసీఆర్‌దే డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. పీఏసీఎస్ చైర్మన్ల పదవీ కాలం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు పీఏసీఎస్ డైరెక్టర్లు సోమవారం వంగపల్లి, యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్లు గొంగిడి మహేందర్‌రెడ్డి, ఇమ్మడి రాంరెడ్డిలకు సనాన్మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి ప్రతి ఎకరాకు నీళ్లందించారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రైతులు వ్యవసాయం చేయాలంటే భయపడే పరిస్థితులు వచ్చాయన్నారు. రైతులను మోసం చేస్తూ రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు కంబాల మల్లేశం, బత్తిని రామకృష్ణ, మేకల రాజు, ధీరావత్ రమేష్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు కొండం అరుణ అశోక్, ధీరావత్ శంకర్‌నాయక్, సరిత మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆయిలయ్య పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో డిజిటల్ సర్వే



యాదగిరిగుట్ట పట్టణంలో సర్వే చేస్తున్న హెలికాప్టర్

యాదగిరిగుట్ట: పట్టణాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం డ్రోన్ ద్వారా జియో స్పేషియల్ సాంకేతికతో నక్షా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, భూపరిశోధన శాఖ ఆధ్వర్యంలో ఇటీవల యాదగిరిగుట్ట పట్టణంలో హెలికాప్టర్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అధికారుల బృందంతో దాదాపు 4 గంటల పాటు భూ సర్వే చేశారు. ఈ కెమెరాల ద్వారా చిత్రించిన ఫిజికల్ ఫొటోలు, వీడియోలు అక్షాంశాలు, రేఖాంశాల రూపంలో రికార్డులు రూపొందించి వా టిని డిజిటలైజేషన్ చేయనున్నారు. సర్వేలో విస్తీర్ణంతో పాటు ప్రభుత్వ భూముల గుర్తింపు, గృహాల సంఖ్య, మురికివాడలు, చెరువులు, కాల్వలు, నాలాలు, హద్దులు, ఆక్రమణలు గుర్తించనున్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో 42 పాయింట్లను ఏర్పాటు చేసి, అత్యాధునిక సాంకేతికత క లిగిన కెమెరాలతో ఏరియల్ సర్వే చేసినట్లు ము న్సిప ల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

డ్రోన్ సహాయంతో తెమడ శాంపిల్స్ తరలింపు



డ్రోన్‌తో ఇంద్రియాల నుంచి టీబీ శాంపిల్స్‌ను పంపిస్తున్న వైద్య సిబ్బంది

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రంలో మంగళవారం ఇండియన్‌కౌన్సిల్ ఫర్ మెడికల్ రిసెర్చ్ ప్రాజెక్టులో భాగంగా డ్రోన్ సేవలను ప్రారంభించారు. క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఐసీఎంఆర్ ఆధ్వర్యంలో తెమడ శాంపిల్స్‌ను సేకరించి భువనగిరిలోని ఏరియా ఆస్పత్రికి డ్రోన్ ద్వారా పంపించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం వైద్యాధికారిణి కపిల, టీబీ సూపర్‌వైజర్ శ్రీనివాసరెడ్డి, ఆరోగ్య ఉపకేంద్రం ఆరోగ్య కార్యకర్త సునిత, టీబీ నోడల్ పర్సన్ ఎంఎ బేగ్, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

దిమ్మెను కూల్చిన వారిపై చర్య తీసుకోవాలని రాస్తారోకో



తుర్కపల్లిలో రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

బొమ్మలరామారం(తుర్కపల్లి) : తుర్కపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం నిర్మించిన దిమ్మెను తొలగించిన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కొండాపూర్ గ్రామంలో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో, మండల కేంద్రంలో విశ్వహిందు పరిషత్, భజరంగ్‌దళ్, బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, పడాల శ్రీనివాస్, పెంటయ్య, మాదురి చంద్ర, రాజేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భళా.. సూక్ష్మకళా



600 మిల్లీ గ్రాముల బంగారంతో ట్రోఫీ



శ్రీనివాసచారి

భువనగిరి: పట్టణంలోని గంజ్ ఏరియాకు చెందిన స్వర్ణకారుడు చొల్లేటి శ్రీనివాసచారి 600 మిల్లీ గ్రాముల బంగారంతో ఏడు గంటల పాటు శ్రమించి ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ– 2025 తయారు చేశాడు. గతంలో బంగారం, వెండితో క్రికెట్, ఫుట్ బాల్ కప్‌లను, పార్లమెంట్ భవనం, తెలంగాణ పటం, బంగారు బతుకమ్మ, ఇటలీలోని కలోసియం, క్రికెట్ స్టేడియం వంటి వాటిని తయారు చేసి అబ్బురపరిచాడు.